ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 46
సంచిక : 177
పేజీలు : 3
శనివారం, మార్చి 21, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## గోదావరిలో ఐదుగురు గల్లంతు

### - ఇద్దరి మృతదేహాలు లభ్యం





**టీమీడియా,మార్చి20, పోలవరం :** పోలవరం జిల్లా గోదావరి నదిలో స్నానానికి దిగిన ఏడుగురు విద్యార్థుల్లో ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. ఎటపాక మండలం పురుషోత్తపట్నం రేవు వద్ద ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది.

గల్లంతైన వారి వివరాలు

వీరంతా అమరావతిలోని ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నట్లు సమాచారం. గల్లంతైన వారు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి), చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పాడిచేటి అభిరామ్ (భద్రాచలం) గా గుర్తించారు. వీరంతా ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతు కాగా మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకున్నారు. గమనించిన స్థానికులు, గజ ఈతగాళ్లు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు



చర్యలు చేపట్టారు.ఏడుగురిలో ఐదుగురు ఆంధ్రాకు చెందినవారే: ఉగాది పండుగ సెలవుల సందర్భంగా వారంతా భద్రాచలం వెళ్లారు. గోదావరిలో స్నానం చేస్తూ లోతు తెలియక రాష్ట్రానికి చెందిన ముగ్గురు యువకులు భద్రాచలానికి

మిగతా 2లో

## ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు

### -జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా,మార్చి20,భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. డిసెంబర్--2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు మరియు సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. 31-12-2025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50 కోట్లు మంజూరు చేయబడగా, 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77%), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40%), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల లక్ష్యానికి గాను 18.44 కోట్లు (58.71%), అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92%) మంజూరు చేయబడినట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగంలో ?847.80 కోట్ల లక్ష్యానికి గాను ?563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62%), గృహ రుణాల్లో



26.30 కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43%) మంజూరు చేశారు. సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30 కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే

మిగతా 2లో

## బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీమీడియా,మార్చి20,ఖమ్మం:** ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు.పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారుశిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్టపరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను



నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ,

మిగతా 2లో

## కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శిగా చింతమళ్ళ రవి



**టి మీడియా, మార్చి20, ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన చింతమల్లరవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు గతంలో ఆరెంపుల సర్పంచ్ గా పనిచేశారు పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం వల్ల నేడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు ఎంపికపట్ల పలువురుకాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని మంత్రి రెవిన్యూ, గృహ నిర్మాణ,పౌర సమాచారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చింతూరులో కార్డెన్ సెర్చ్



**మీడియా ,మార్చి20 ,చింతూరు:** చింతూరు పోలీసులు శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా , పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ , ఎస్పి బొడ్డు హేమంత్, సిఐ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో చింతూరులోని సంత మార్కెట్ లోను, చింతూరు ఒడ్డు లోని ప్రతి ఇంటిని సందర్శించి,కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు సేకరించారు. ఇంట్లో ఉండే జనాభా ఎంత ? ప్రతి ఇంట్లో అద్దెకు ఎవరు ఉంటున్నారు ? మొదలగు వివరాలు సిబ్బందితో సేకరించారు. చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ అవడంతో, గంజాయి అక్రమ రవాణా, కొత్త వ్యక్తుల గురించి ఆరా తీశారు. అలాగే సి బుక్కు లేని ద్విచక్ర, ఆటో, తదితర వాహనాలు గురించి వివరాలు సేకరించారు. కొత్త అపరిచిత వ్యక్తుల వివరాలు, వేలి ముద్రలు కూడా సేకరించారు. ఈ కార్యక్రమంలో ,ఎస్ఐ రమేష్, తో పాటు,ఎ ఎస్ఐ దొర, మల్లికార్జున్, పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షలో గిరిజన విద్యార్థికి 5వ ర్యాంకు



**టీ మీడియా ,మార్చి20 ,చింతూరు:**నవోదయ ఆరో తరగతి ప్రవేశాల ఎంట్రన్స్ టెస్టులో చింతూరు మండలం పోలవరం జిల్లా ఎర్రంపేట ఎంపీపీ పాఠశాల కు చెందిన కారం నిక్షిప్త సాయి అనే విద్యార్థిని నవోదయ ఎంట్రన్స్ లకు పరీక్షలు రాయగా డివిజన్ స్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండా కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని మంచిర్యాంకు సాధించడం గొప్ప విషయం అని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులైన కారం ధారయ్య గంగాభవానిలను అభినందించారు.



## ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్

**టీమీడియా,మార్చి20, ఖమ్మం:**ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్ అని,ఈ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయ్,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు.నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల 32 వ డివిజన్ లో పార్టీ డివిజన్ అధ్యక్షులు నన్నే పఠాన్ అద్యక్షతన జరిగిన రంజాన్ తో ఫా కిట్ ల పంపిణీ కార్యక్రమం లో ఆయన అతిథి గా పాల్గొని కోట్లను 50 మందికి పంపిణీ చేశారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో విశిష్ట మైనదని అన్నారు.ప్రతీ ఒక్కరూ మానవాళి సుఖశాంతులు కోసం ప్రార్ధనలు చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నామవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వంటగ్యాస్ కొరత లేకుండా అందించాలి

**-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం**

**టీ మీడియా,మార్చి20,సత్తుపల్లి:** స్థానిక సత్తుపల్లి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో వంట గ్యాస్ కొ రత లేకుండా ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఐద్వా ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ డీలర్ సుధాకర్ కు ప్రతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ మాట్లాడుతూ గ్యాస్ కొరత లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గతంలో 21 రోజులకు వచ్చే గ్యాస్ ఇప్పుడు 45 రోజులకు పెంచడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారు.అంతేకాకుండా ఇప్పుడు పిల్లలు ఎగ్జామ్స్ టైం, పెళ్లిళ్ల పండగలు టైం లో గ్యాస్ ఏజెన్సీలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇలాంటి నిబంధనలు తీసుకురావడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ బాధ్యులు తక్షణమే ప్రజలకు అవసరమైనటువంటి గ్యాస్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి, మహిళా సంఘం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి , మహిళా సంఘం నాయకులు పుష్పవల్లి, మిట్టపల్లి నాగమణి, కృష్ణవేణి, లత లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో

**చెందిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు యువకులు క్షేమంగా బయటపడ్డారు.**

## చింతూరులో కార్డెన్ సెర్చ్

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికిప్రత్యేక రైళ్లను నడపాలి

**సామాజిక కార్యకర్త**

**ఇందుర్తి సురేందర్ రెడ్డి.**






**టీ మీడియా,మార్చి20,సింగరేణి(కారేపల్లి):**దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం లో ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు.ప్రతిఏటా శ్రీరామనవమి రోజున భద్రాద్రి సీతారాములవారి కళ్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం కూడా ఆనవాయితీగా వస్తుందన్నారు.అంతే కాకుండా సీతారామ కళ్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరామచంద్రుడికి కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా ఈ పట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా హాజరవుతారని,ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ సీతారామ కళ్యాణం, శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారనీ అన్నారు.
భద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉండగా ఈ స్టేషన్ వరకు రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయమన్నారు.దీనితో ఈ వేడుకలకు హాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గంగానే భద్రాచలం చేరుకుంటున్నారన్నారు.ఈ సంవత్సరం అయినా రైల్వే అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీరామనవమి, 28వ తేదీ జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని భక్తులు కోరుతున్నారు.సికింద్రాబాద్-భద్రాచలం రోడ్,విశాఖపట్నం-భద్రాచలం రోడ్డు,తిరుపతి-భద్రాచలం రోడ్డు, బల్లార్షా-భద్రాచలం రోడ్డు మధ్య వయా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.

# దాతృత్వానికి ప్రతీక రంజాన్

**-ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు**

**టీ మీడియా,మార్చి20, రుద్రంపూర్:** పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సహనం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న తరుణంలో ఆర్‌సిఓఏ క్లబ్ ఆధ్వర్యంలో ముస్లిం ఆఫీసర్స్ అసోసియేషన్, ఉద్యోగుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు ముఖ్య అతిథిగా హాజరై ఉపవాసం విరమించి అనంతరం మాట్లాడారు. రంజాన్ మాసం మనిషిని మంచితనం, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వైపు నడిపించే పవిత్ర కాలమన్నారు. రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ఒకేచోట చేరి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా మనుషుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడతాయన్నారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడమే సమాజానికి అసలైన బలం అని ఆయన తెలిపారు.సింగరేణి సంస్థలో వివిధ మతాలు, సంస్కృతులు కలిసిమెలిసి పనిచేయడం సంస్థ ప్రత్యేకత అని, ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించి సోదరభావాన్ని మరింత బలపరుస్తాయని చెప్పారు. రంజాన్ ఉపవాసం మనకు పేదల కష్టాలను గుర్తుచేసి దాతృత్వం, సేవాభావం పెంచుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ముస్లిం ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్తార్ అనంతరం అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో విందును ఆరగించారు. కార్యక్రమం ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి. ఎం జీ.వీ కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ సూర్యనారాయణ రాజు, వీకే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్,



సి ఎం ఓ ఏ ఐ ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఏజిఎం పర్సనల్ మోహన్ రావు, డీజీఎం జాఫర్, ఎస్ఓఎం షాకీర్, డివైఎస్ సి.నజీర్, సంక్షేమ అధికారి ఖలీల్, షకీల్, సీనియర్ పిఓ మతిన్, ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అబ్దుల్ బాషీద్, షకీల్, సోను భాయ్, రుద్రంపూర్ మసీద్ ఏ ఖూబా మౌలానా మొహమ్మద్ మజార్, అజీజ్ ఖాన్, షమీం పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించిన కార్పొరేటర్

**టీ మీడియా,మార్చి20,ఖమ్మం :** సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానిక కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ( వయసు 70 సం ) తెలిపారు . వారు లబ్ధిదారులుగా రావడం ఆ తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అద్దెంకి వారి వీధిలో సొంత జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్ , రజియా అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్ల విస్తీర్ణ , ఇందిరమ్మ ఇల్లు , డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని మన

## ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు

అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లుప్రత్యేకశిబిరాలునిర్వహించాలనికలెక్టర్ఆదేశించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35 కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23%) మంజూరు చేయబడినట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాలు -- బ్యాంక్ లింకేజీ, ఎన్పీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారఅనంతరం నాబార్డ్ వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీలో మెగా హెల్త్ క్యాంప్

**టీ మీడియా,మార్చి20, బూర్గంపహాడ్:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ పీహెచ్‌సీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ బొర్రా సుభద్ర ప్రారంబించారు. శిబిరంలో సుమారు 413 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 93 మంది గర్భిణులు, 34 మంది పంటి సమస్యతో బాధపడే వారికి, 29 మంది చిన్నారులు, 157 మందికి ఆయా విభాగాల వైద్యులు, జనరల్ ఫిజీషియన్లతో పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ స్పందన, పీహెచ్‌సీ వైద్యులు పావని, చిన్నపిల్లల వైద్య నిపుణులు ప్రియాంక, జనరల్ మెడిసన్ వైద్యులు స్నేహ, వైద్యులు క్రాంతికుమార్, సాగరిక, అమరేందర్‌రెడ్డి, రాజేశ్‌తో పాటు ప్రత్యేక విభాగాల వైద్యులు, హెచ్ఐఓ రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## టేక్ హోం రేషన్ పంపిణీ

**టీ మీడియా,మార్చి20, బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పంచాయతీ పరిధి శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గుంపులో ఐసీడీఎస్ సీడీపీఓ రేవతి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ గుంపులో చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, వారికి అందుతున్న సౌకర్యాలను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శ్రీరాంపురం కాలనీలో అంగన్‌వాడీ సెంటర్ ఉండగా ఎస్టీ కాలనీగుంపులో సెంటర్ లేకపోవడంతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలంటే రెండు కిలోమీటర్ల వ్యత్యాసంఉండడంతో అంగన్‌వాడీ సౌకర్యాలకు నోచుకోలేకపోతున్నారు. ఈ సమస్య తెలుసుకున్న సీడీపీఓ సూపర్‌వైజర్ సక్కుబాయితోకలిసి గుంపులో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని టేక్ హోం రేషన్ పంపిణీ చేశారు.అంతేకాకుండా ఇప్పటికే ఇక్కడ నూతనంగా అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు ఇప్పటికే రెండుసార్లు ప్రతిపాదనలు ఇటు ఐటీడీఏ పీఓ, అటు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఎస్టీ కాలనీ గుంపు పరిధిలో మొత్తం 65 కుటుంబాలు ఉండగా 265 మంది జనాభా ఉన్నారని, గర్భిణులు, బాలింతలు నలుగురు, మూడు నుండి ఆరేళ్ల పిల్లలు 15 మంది ఉన్నట్లు చెప్పారు. ఎస్టీ కాలనీలో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందిన సౌకర్యాలను ఎస్టీ కాలనీ గుంపులో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సీడీపీఓ తెలిపారు. త్వరలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారికి సేవలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సులోచన, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా రంజాన్ పండుగ సంతోషాలు వెల్లివిరియాలి

- దానధర్మాల ద్వారా పేదల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన పండుగ
- భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ పవిత్ర ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**టీ మీడియా,మార్చి20, కొత్తగూడెం**

రంజాన్ పండుగ సమానత్వానికి, మానవత్వానికి నిలువుటద్దమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆయన ముస్లిం కుటుంబాలకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లిం సోదరులందరూ ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా జకాత్ వంటి దానధర్మాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం రంజాన్ పౌనఃపున్యాన్ని చాటుతుందని వివరించారు. మనిషిలోని స్వార్థాన్ని వీడి, తోటివారికి సహాయపడే గుణాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని తెలిపారు. పవిత్ర ప్రార్థనలు సమాజంలో శాంతిని, ఐక్యతను నెలకొల్పాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా కోరారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**-- పింగిలి నరేశ్ పిలుపు**



**టీ మీడియా,మార్చి20, ఇల్లెందు :** ఇల్లెందు పట్టణంలో ఉన్న మున్నూరు కాపులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి పింగిలి నరేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద గల పింగళి హోండా షోరూంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుండి ఇల్లెందు పట్టణంలో మున్నూరు కాపులు అన్ని పార్టీలకి అండగా నిలిచారన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీలో 5వ వార్డులో చిల్లా విజయభారతి, 19వ వార్డులో పింగళి అనూహ్య ఇద్దరు గెలిచారని, వారు మున్నూరు కాపు సంఘం నుండి కౌన్సిలర్ గా విజయం సాధించడం అభినందనీయమన్నారు.పట్టణంలో అధిక శాతం ఉన్న మున్నూరు కాపులను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నాయని, పదవుల విషయంలో పక్కన పెట్టడం బాధకరమన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని ఆకాంక్షించారు. ఇల్లెందులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర్ రావు, కటకం పద్మావతి, లలిత శారద, సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్, ఉపాధ్యక్షులు పగడాల చందు, పాలెపు ఆనంద్, రాజౌరి మంజుల, నల్ల శ్రీను, దుర్గారావు, పెద్దినేని హరి, కల్వల సుధాకర్, చెట్టి సునీత, రాగవరపు రాకేశ్, ప్రేమ్, గౌతమ్ నాయుడు, నితీశ్ నాయుడు, బత్తిని సాంబ పాల్గొన్నారు.

# ప్రధాన రంగాలకు మొండి చేయి

**-బడ్జెట్పై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**టీ మీడియా,మార్చి20, ఖమ్మం :** రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధాన రంగాలకు మొండి చేయి చూపారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతగా దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి యేటా కనీస పెరుగుదల – నమోదు కావాలని పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఇలా జరగాల్సి ఉన్నా అది జరగ లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి –సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిగే పరిస్థితి కనిపించడం లేదని సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ బడ్జెట్ తర్వాత ఖచ్చితంగా పింఛన్లు పెరుగుతాయని ప్రజలు ఆశించారని కానీ కేటాయింపులు చూస్తే పింఛన్ పెంపుదల లేదన్నారు. ఆర్టీసి, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తదితర విషయాల్లో ఈ బడ్జెట్లో సరైన రీతిలో కేటాయింపులు లేవన్నారు. అంకెలు గొప్పగా చెప్పినా, పది శాతం పెరిగిందని చెప్పినా నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం నాలుగు లక్షలు పైబడి చూపించారని కానీ అది వాస్తవానికి విరుద్దంగా ఉందని సురేష్ తెలిపారు



## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

**-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**టీ మీడియా,మార్చి20,భద్రాద్రి కొత్తగూడెం** :ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్–ఉల్–ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

# జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవు

**-సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యే చాన్స్ లేదు**

**-సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా**



**టీ మీడియా,మార్చి20,ఖమ్మం :** 2026–27 తెలంగాణ బడ్జెట్ రూ. 3,24,234 కోట్లపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త కేటాయింపుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు దక్కే వాటా తప్ప ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేకపోవటంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని నున్నా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బడ్జెట్ పై శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నామని ఈ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో సంక్షేమం, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని, ప్రజల ఆశలను నిరాశపరిచేలా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, బడ్జెట్‌లో సరైన ప్రణాళిక లేదని, భారీ అప్పులపై స్పష్టత లేదని, ఇవి ప్రజలపై భారాన్ని పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ఇది ప్రగతికి ప్రతిబంధకంగా మారుతుందని అభిప్రాయపడింది."సూపర్ సిక్స్" గ్యారెంటీలపై అనుమానం నెలకొందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించలేదని, ఇది కేవలం మాయమాటల బడ్జెట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతున్నామని చెబుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మార్పులు లేవని, 2026–27 బడ్జెట్ అంకెలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు, వాస్తవిక అవసరాలకు ఈ బడ్జెట్ ఏమాత్రం అద్దం పట్టడం లేదని, బడ్జెట్ పద్దులు ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.196 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు. రవాణా, నీటిపారుదల, సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా నిధులు కేటాయించినట్లు మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బడ్జెట్లో నీటిపారుదల రంగానికి రూ.24వేల కోట్లు కేటాయించినా సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక ఊసు లేకపోవటంతో ఈ ఏడాది ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే స్థితి లేదని తెలిపారు. మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి గత బడ్జెట్లలో రూ.690 కోట్లు కేటాయించారు. అందులో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేసి కొంత మొత్తం పనులు పూర్తి చేశారు. ఈ వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రులు చెబుతున్నా దానికి ప్రత్యేక కేటాయింపులు అంటూ ఏమీ లేకపోవడంతో గోడ నిర్మాణం పూర్తవటంపై సందేహాలు నెలకొన్నాయన్నారు. కాంట్రాక్టర్ కూడా బిల్లులు సకాలంలో అందడం లేదని పనులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. దీన్నిబట్టి బడ్జెట్లో నిధులు కేటాయించటం... కేటాయించకపోవడం వృత్తి అంకెల గారడీ తప్ప మరొకటి కాదని విమర్శించారు.